


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 24 అక్టోబర్ 2025 6 పేజీలు


## ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ

# నిరంతర అభివృద్ధి

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ వెల్లడి

### - నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### - పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వాటిని అధిగమిస్తూ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని వివిధ డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి అభివృద్ధి పనులకు గురువారం (మిగతా 2లో)



## మాక్లూర్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

### - గొట్టిముక్కలలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను, గొట్టిముక్కలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీ స్కూల్‌ను సందర్శించి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం, అరటి పండ్లు అందిస్తున్నారా అని



ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. బాలికలకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని (మిగతా 2లో)



## బస్సులో పోచారం

### - విద్యార్థినుల సాధక బాధలు తెలుసుకున్న ఎమ్మెల్యే..

**సూర్య నసురుల్లాబాద్**

బాన్సువాడ పట్టణంలో విద్యార్థినుల ప్రయాణ సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతను మరొకసారి చాటుకున్నారు.విద్యార్థినులు రోజూ కళా శాలకు రాకపోకల్లో ఎదుర్కొంటు న్న ఇబ్బందులను గమనించిన పోచారం ఈ నెల14న ఎస్ఆర్ ఎన్‌కే కళాశాల నుండి బాన్సువాడ జూనియర్ కళాశాల వరకు ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయించారు. గురువారం  రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్తో కలిసి పోచారం శ్రీనివాసరెడ్డి అకస్మికంగా బస్సు సర్వీసులను తనిఖీ చేశారు.విద్యార్థినులతోపాటు బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు బస్సులో ప్రయాణిస్తూ, వారి అనుభవాలు, విద్యా వసతులు, సమస్యల గురించి స్వయంగా (మిగతా 2లో)





## తల్లి బిడ్డకు సరైన పోషణతో ఆహారం ఇస్తే

# ఆరోగ్యంగా ఉంటారు

### - ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తల్లి బిడ్డకు సరైన పోషణతో ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. గురువారం గుండారం గ్రామంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, తల్లులు, చిన్నారులకు గుడ్లు, పాలు, బాలామృతం, స్నాక్స్ వంటి నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేస్తోందని చెప్పారు. సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి (మిగతా 2లో)

## ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ ఈ నెల 31 లోగా

# వంద శాతం జరగాలి

### - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పై తన ఛాంబర్ లో సంబంధిత అధికారులు పిడి హౌసింగ్, మెప్మా,  మున్సిపల్ కమిషనర్, డీఈ, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించి గడువులోగా  మార్కవుట్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ (మిగతా 2లో)



# ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ నిరంతర అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

శంకుస్థాపనలు చేశారు. గౌతమ్‌నగర్‌లో రూ. 3.46 కోట్ల వ్యయంతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్, సీసీ డ్రైన్స్, ఆర్.సి.సి స్లాబ్ కల్వర్ట్ ల నిర్మాణాలకు, ఎల్లమ్మగుట్ట అమ్మ వెంచర్ లో రూ. కోటి 19 లక్షల చేపట్టనున్న సీసీ రోడ్లు, బిటీ రోడ్ల నిర్మాణ పనులకు, న్యాల్ కల్ రోడ్డులో రూ. 3.43 కోట్ల రూపాయలతో వరద నీటి కాలువలు, బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాలపల్లిలో రూ. 37 లక్షలతో ఉర్దూ మీడియం కళాశాల మరమ్మతు పనులకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయిస్తున్నామని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా, వ్యవసాయం, విద్యా, వైద్య రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కలిసికట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రజల అవసరాలను గుర్తిస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. నిజామాబాద్ నగరంలో మంజూరైన పనులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో నుడా చైర్మన్ కేశవేణు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# తల్లి బిడ్డకు సరైన పోషణతో ఆహారం ఇస్తే ఆరోగ్యంగా ఉంటారు

(మొదటి పేజి తరువాయి)

చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 33 అంగన్వాడి భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాత భవనాలకు మరమ్మత్తులు, లైటింగ్, బాత్రూములు, వంటగదుల సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు పంపించామని, త్వరలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మినీ అంగన్వాడి సెంటర్లలో పనిచేస్తున్న టీచర్లను అప్గ్రేడ్ చేసి సమాన వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నర్సరీ తరగతులను ప్రారంభించబోతోందని, నర్సరీ నుండి నాలుగవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. తరువాత పోషకాహార పదార్థాలు తయారు చేసిన అంగన్వాడి టీచర్లకు బహుమతులు ప్రధానం చేశారు. గర్భిణీల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని పండ్లు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్ , ఐసీడీఎస్ పీడీ రసూల్ బీ, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారి బాబా వేధింపులు భరించలేక పురుగు మందు తాగిన గిరిజన రైతు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రాణం పోయినా సరే ట్రాక్టర్ ఇవ్వాలి అని మూర?ంగా ప్రవర్తించిన బాబాయ్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఫారెస్ట్ అధికారి బాబా వేధింపులు భరించలేక పురుగుల మందు తాగిన కాట్రాజ్ సుభాష్ ను పరమార్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు ఈ సందర్భంగా వారు సుభాష్ ఆయన కుటుంబ సభ్యుల తో మాట్లాడి దీనికి బాధ్యుడైన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకునేంతవరకు మీ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులుగా ఉన్నటువంటి బాబా కాట్రోత్ సుభాష్ రాజంపేట మండలం జోగ్రం గుట్ట తండాకు చెందిన గిరిజన రైతులను గత కొంతకాలంగా డబ్బుల కోసం వేధిస్తున్నాడని ఆయనకు అనుకూలంగా లేకపోవడంతో పలుమార్లు తప్పుడు కేసులు పెట్టించి జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ కోర్ట్ ఆర్డర్లు ఉన్నప్పటికీ మీ కొట్టు తో మాకు సంబంధం లేదని పాత కేసులు ఉన్నాయని ఇసుక ట్రాక్టర్ ఇస్తావా డబ్బులు ఇస్తావని బెదిరించిన ఇవ్వకపోవడంతో దీనిపైన ఏమీ అవగాహన లేని రాజంపేట ఎస్సై పోలీసులతో చేరుకొని ఓ స్మగ్లర్ రౌడీ షీట్లను ట్రీట్ చేసినట్టు ఇంటి చుట్టూ తిరుగుతూ గల్ల పట్టి తీసుకొచ్చి అందరి ముందు అవమానకరంగా ప్రవర్తించి చస్తే చావు మాకేం లేని బెదిరించడం జరిగింది భరించలేని కాటోచుభాష్ వెంటనే పురుగుల మందు తాగి పడిపోయినప్పటికీ ఈ ప్రాణం పోతే మాకేంది నువ్వు కావాలి ట్రాక్టర్ కావాలి అని వేధించి మూర?ంగా ప్రవర్తించిన ఇతనిపై ఈ జిల్లా ఎస్పీ గా

## వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఎస్సై భార్గవ్ గౌడ్

**సూర్య, నాగిరెడ్డిపేట్**



పోలీస్ అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు పోలీస్ స్టేషన్లో పని ప్రదేశంలో లింగ వివక్షత అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించగా,గోపాల్పేట్ హైస్కూల్లో డ్రగ్స్ అవగాహన -డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండాలనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భార్గవ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య రెంజల్**



మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ ను మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. గురువారం మండలంలోని సాటాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ ఇంటి వద్ద ఆయన ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో పరామర్శించారు. హైదరాబాదులో చికిత్స చేసుకొని తిరిగి ఇంటికి రావడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య క్షేమలను విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పామాయిల్ పంటలను సాగు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపాలని, పామాయిల్ సాగు చేసినట్లయితే ఫ్యాక్టరీ ఏర్పాటు జరుగుతుందన్నారు. ఆయన వెంట ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బీన్ హుందన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జావిద్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మండల అధ్యక్షుడు ఎమ్మెల్యే రాజు, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ డివిజన్ యూత్ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్, కిరణ్, డైరెక్టర్లు శ్రీనివాస్, అంజయ్య, కాంగ్రెస్ నాయకులు పులి శ్రీనివాస్, జనార్ధన్, ధనుంజయ్, గయాసుద్దీన్, హాజీ ఖాన్, ఓడ్డెక్క మోహన్, నరసయ్య, నితిన్, గంగాధర్, రవి, సాయిలు, గంగారాం, అనిల్, పురుకాన్, శబ్బు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయించాలి

### -లింగంపేట్ ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు నిర్మాణాలను వేగవంతం చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో నరేష్ సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను తొందరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ నిర్మాణాలు ఏ స్థాయి వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో శానిటేషన్ పనులు ఎప్పటి కప్పుడు చేయించాలన్నారు. డ్రైడే ఫ్రైడే లో పాల్గొనాలని తెలిపారు. హౌస్ టాక్స్ పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మలహరి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# బస్సులో పోచారం

(మొదటి పేజి తరువాయి)

అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ,ఇప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి కళాశాలకు చేరుతున్నాం. మా సమస్యపై వెంటనే స్పందించి ప్రయాణ సౌకర్యం కల్పించిన పోచారం కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. పోచారం విద్యార్థినుల సూచనలు శ్రద్ధగా విని,భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని సౌకర్యా లు కల్పించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. కార్యక్రమంలోదేశాయిపేట్ మాజీ సర్పంచ్ మోరీల్ శ్రావణ్‌కుమార్,ఆర్టీసీ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ ఈ నెల 31 లోగా వందశాతం జరగాలి

(మొదటి పేజి తరువాయి)

పథకం జిల్లాలో సమగ్రంగా నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లు నిర్మించుకునేల వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్కౌట్ పనులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి అర్హత గల కుటుంబం త్వరితగతిన తమ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించేందుకు అవసరమైన స్థల మార్కింగ్ పనులు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఎంపిడిఓ లు, ఎంపీవోలు తమ తమ మండలాల్లో పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, గృహనిర్మాణ శాఖ,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్కౌట్ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా, మార్కౌట్ పూర్తి చేసిన గ్రామాల వివరాలు ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని, వంద శాతం లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక మానిటరింగ్ బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదలకు సొంత గృహం కల స్వప్నం సాకారం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇళ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం అందించడం వల్ల గ్రామీణ మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందన్నారు .జీపీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి, మెప్మ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, డీఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కాగా, పాఠశాలలో తుది దశలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయించాలని ఏ.ఈ ఉదయ్ కిరణ్ కు సూచించారు. అనంతరం మాక్లూర్ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, రికార్డులలో పొందుపర్చిన వివరాలను తనిఖీ చేశారు. నిర్దేశించిన విధంగా వివరాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత అధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా కొనసాగేందుకు వీలుగా అవలంభించాల్సిన పద్ధతుల గురించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే మిల్లులకు తరలించి, ట్రక్ షీట్లు తెప్పించుకోవాలని, వేగంగా ట్యాబ్ ఎంట్రీలు జరిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంబడి తహసీల్దార్ ఆకుల శేఖర్,కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి,వ్యవసాయ అధికారులు,తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ లో ఎమ్మెల్యే తోట మార్క్ రాజకీయం

**- ముక్తకంఠంతో డిసిసి అధ్యక్షుడి పేరు ప్రతిపాదన - డిసిసి అధ్యక్ష ఎన్నికల్లో కనిపించని వర్గ పోరు**

**సూర్య నిజాంసాగర్**

కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మార్క్ రాజకీయం కొనసాగుతోంది. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలియ తిరుగుతూ కార్యకర్తలను నాయకులను కలుస్తు న్నారు. గ్రామాల్లో ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపులను ప్రోత్సహిస్తే ఎంత పెద్ద నాయకుడైన సహించేది లేదని బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. పార్టీ కార్యక ర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి పనుల ప్రారంభో త్సవాలు, చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొం టున్నారు. ఎమ్మెల్యే ఏ మండలానికి వెళ్లిన ఆ మండలంలోని గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంలో లబ్ధిదారుల నుండి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు తీసుకున్నట్లు తెలిస్తే వారు ఎంతటి వారైనా సరే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం నిజాంసాగర్ లో అక్టోబర్ 17న జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో నియో జకవర్గంలోని ఎనిమిది మండలాల నాయ కులు కార్యకర్తలు ముక్తకంఠంతో డిసిసి అధ్యక్షుడిగా నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ పేరును ప్రతి పాదించారు. ఢిల్లీ నుండి వచ్చిన ఏఐసీసీ పరిశీలకులు డిసిసి అధ్యక్ష పదవి కోసం కార్యకర్తలు, నాయకులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అయినప్పటికీ నియోజకవర్గంలో నుండి డిసిసి అధ్యక్ష పదవి కోసం మల్లికార్జున్ ఒక్కరే దరఖాస్తు చేశారు. జుక్కల్ నియోజకవర్గం లో నుండి కేవలం ఒకే ఒక్కరు పోటీలో ఉండడంతో ఎమ్మెల్యే మార్క్ రాజకీయం కనబడింది. జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు ఉంటే డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకొని పోటీలో ఉండే వారని పరిశీలకులు అంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, నియోజకవర్గాల్లో డిసిసి అధ్యక్ష పదవి కోసం ఒకరి కంటే ఎక్కువమంది పోటీలో ఉన్నారు. కేవలం జుక్కల్ నియోజకవర్గం నుండి కామారెడ్డి డిసిసి అధ్యక్ష పదవి కోసం మల్లికార్జున్ ఒక్కరే పోటీలో ఉండడంతో జుక్కల్ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని పరిశీలకులు పేర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వెంట నడిచిన కొందరు సీనియర్ నాయకులు ప్రస్తుతం ఎమ్మెల్యేతో పాటు



కనిపించకపోవడంతో గ్రూపు రాజకీయాలు ఉన్నట్లు కొందరు సృష్టిస్తున్నారని అవి పుకార్లు, ఊహాగానాలు మాత్రమే అని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి అందరూ కలిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. జుక్కల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు ఉంటే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం పార్టీ లోని ఇతరులు దరఖాస్తులు చేసుకునే వారని, పార్టీలో గ్రూపులు లేనందువల్లే ఇతరులు ఎవరు డిసిసి పదవి కోసం దరఖాస్తు చేసుకోలేదని పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ కావడంతో నాయకులు ఒక్కోసారి ఒకరిపై ఒకరు బహిరం గంగానే పలుసార్లు విమర్శలు చేసు కుంటూ ఉండే విషయం అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో ఒకరిపై ఒక్కరు ఎన్నిసార్లు విమర్శలు చేసుకున్న ఎన్నికలు వచ్చే నాటికి నాయకులు అందరూ కలిసిపోయి అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం పనిచేయడం చూస్తూనే ఉన్నాం. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అర్నిశలు కృషి చేస్తున్నారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరం

**సూర్య బీబీపేట**



గురువారం నాడు ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో అంతర్జాతీయ సహకార సంవత్సరం కార్యక్రమంలో భాగంగా చైర్మన్ ఏదుల్లా ఇంద్రసే నారెడ్డి అధ్యక్షతన NABARD బ్యాంకు DDM శ్రీ ప్రవీణ్ కుమార్ మరియు NDCC%బ్యాంకు CEO శ్రీ వందే నాగభూషణం మరియు DGM శ్రీ లింబాద్రి గారు AMC చైర్మన్ శ్రీ పాత రాజు గారు ,సహకార బ్యాంకు గురించి మరియు నాబార్డ్ గురించి రైతులకు అవసరమగు సూచనలు మరియు వారికి ఆర్థికపరమైన అవసరం కల్పించే లోన్ల విషయంలో అవగాహన కల్పించారు,లోన్లు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ పొందగలరని తద్వారా సొసైటీకి మరియు బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు చేసిన వాళ్ళు అవుతారని, రైతులకు రుణాలు అందించి వ్యవ సాయాన్ని ప్రోత్సహించడం, మరియు సహకార బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేస్తే, ఎక్కువ వడ్డీ వస్తుందని, రైతుల క్షేమమే నాబార్డ్ యొక్క లక్ష్యమని DDM శ్రీ ప్రవీణ్ కుమార్ గారు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు మరియు సెక్రటరీ నర్సాగౌడు మరియు సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అందరూ వన మహోత్సవం కార్యక్రమం కింద చెట్లు నాటారు.

## డ్రగ్స్ నివారణకు విద్యార్థులు కృషి చేయాలి

**-ఎస్సై ఆంజనేయులు**

**సూర్య- బిక్కనూర్**



డ్రగ్స్ నివారణలో విద్యార్థులు తమ వంతుగా కృషి చేయాలని, ఎస్సై ఆంజనేయులు పిలుపునిచ్చారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్ర ంలోని స్థానిక శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర- డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంలో విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బూర్ల రేణు కుమార్, ప్రిన్సిపల్ అశోక్ యాదవ్, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం బస్సుల పెంపు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**



మండలా విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా కేంద్రం నుండి మెదక్ జిల్లా రామా యంపేట పట్టణానికి అదనంగా బస్సులు కేటాయిం చేందుకు కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి చెప్పారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా సరైన సమయానికి బస్సులు రాకపోవడం కళాశా లలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్న విష యాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి వివరిం చగా, వెంటనే స్పంది ంచి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు ఫోన్ చేసి అదనంగా బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో, విద్యార్థుల సౌక ర్యార్థం అదనపు బస్సులు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు దుంపల మోహన్ రెడ్డి,పెద్ద బచ్చుగారి మహిపా ల్ రెడ్డి, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, జనార్దన్ రెడ్డి, నీలా అంజయ్య, చీకోటి ప్రభాకర్ పాల్గొన్నారు

## రుణాలను సక్రమంగా చెల్లించాలి

**- ఐకెపి ఎపిఎం**

**సూర్య- బిక్కనూర్**



మహిళా సమైక్య ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తీసుకున్న శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలను సకాలంలో చెల్లిం చాలని ఐకెపి ఎపిఎం సాయిలు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాల యంలో సర్ఫ్ హెచ్ వన్ అంతర్గత ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రుణాల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి బి ఓ ఆడిటర్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, సీసీలు,వివోఏలు, వివో అధ్యక్షులు,అకౌంటెంట్ ఆపరేటర్, కార్యాలయ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం చిట్టాపూర్, కిసాన్ నగర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యం లో వరి కొనుగోలు కేంద్రాలు ఏఎంసి చైర్మన్ ముత్యం రెడ్డి ప్రారంభించటం జరిగింది అని తెలిపారు, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు గిట్టుబాటు ధర పొంది లాభాదాయకంగా అమ్ముకోవచ్చని సూచించారు, దాళరులకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వనీకి విక్రయించానాట్లయితే మద్దతు ధర లభించి రైతుకు లాభాదయకంగా ఉంటుందన్నారు, రైతులు ధాన్యాన్ని తాలు తప్ప లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లకు తీసుకురావా లని సూచించారు, ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుంది అని తెలియజేశారు, కావున ప్రతి ఒక్క రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ భరత్, చిట్టాపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్, రమణ, పంచా యితీ సెక్రటరీ, హరికృష్ణ, వీడీసీ ఛైర్మెన్, రాజబాబు, ప్రజా ప్రతినిధులు మహిళా సంఘ ప్రతినిధులు, రైతులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలకు ఎంపిక

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం జడ్.పి. హెచ్.ఎస్ తిరుమ లా పూర్ క్యాంపు విద్యార్థిని లు ఆర్చరీ పోటీల్లో మెరి శారు. దోమకొండలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి అర్చరీ (Archery) పోటీల్లో జడ్పీహెచ్ ఎస్ తిరుమలాపూర్ క్యాంపు పాఠశాల విద్యార్థినులు సుమిత్ర, అశ్విని అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలకు ఎంపిక అయ్యారు.వారి ప్రతిభను గుర్తించిన మండల విద్యాధి కారి నాగే శ్వరరావు విద్యార్థినులను అభినందించా రు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఉపాధ్యాయుడు శ్రీనివా స్, వ్యాయామ ఉపాధ్యాయు డు జే.పిరియా, ఉపా ధ్యా యులు విద్యార్థినులను సత్కరించారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యా యుల మార్గదర్శకత,తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితంగా ఈ విజయాన్ని సాధిం చగలి గారని ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తు లో రాష్ట్ర,జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.

## కల్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ పట్టణంలోని రాష్ట్ర వ్యవసాయ సలహా దారు,బాన్సువాడ ఎమ్మె ల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో కల్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్,వర్ని మండలా లకు చెందిన మొత్తం 155 మంది లబ్ధి దారులకు చెక్కులను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ అంద జేశారు.ఈ సందర్భంగా పోచా రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని,ప్రతి అర్హత కుటుంబం ప్రభుత్వ సహాయం పొందేలా కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో కామా రెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాలేఖ్,మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,సొసైటీ చైర్మన్ ఎర్వాల కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాస్, నాయకులు నార్ల రవీందర్,నార్ల సురేష్, పిట్ల శ్రీధర్,మోహన్ నాయ క్, గోపాల్ రెడ్డి,యండి దావూద్,నార్ల ఉదయ్,అసద్ బిన్ మొహ్సిన్,అఫ్రోజ్,వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షకులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**- కలెక్టర్ కు విన్నవించిన బిజెపి నాయకులు**

**సూర్య, కామారెడ్డిజిల్లా ప్రతినిధి,**

బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర రాజధానిలో గోరక్షకులపై దాడి చెందిన నిధితు లను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలనీ డిమాండ్ చేస్తూ బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని పోచారంలో గోవులను తరలిస్తున్న ఎంఐఎం నాయకులను అడ్డుకున్నందుకు సోను సింగ్ (ప్రశాంత్) పై తుపాకీతో కాల్పులు జరపడం జరిగిందనీ, ఈ కాల్పులలో తీవ్రంగా గాయపడ్డ సోను (ప్రశాంత్) ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనీ అన్నారు. ఇలాంటి మతవాద దాడులు రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని నిరూపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ తెలంగాణ రాష్ట్రంలో ఎం.ఐ.ఎం మతోన్మాద



మూకల స్వైర విహారం విపరీతంగా పెరిగిపోయిందనీ, ఎం.ఐ.ఎం నాయకుల రాక్షసత్వానికి బీ.ఆర్.ఎస్ పార్టీ మౌనంగా ఉండి మద్దతు తెలిపితే, కాంగ్రెస్ పార్టీ వెన్నుతట్టి ప్రోత్సహిస్తుందనీ అన్నారు. అమాయక ప్రజలపై, అధికార యంత్రంగం పై, చివరికి రక్షణ కల్పించే పోలీసుల గుండెల్లో ఎం.ఐ.ఎం గూండాలు కోరలు దింపుతున్నా.. చోద్యం చూస్తున్న చేవలేని కాంగ్రెస్ పార్టీ చేతకానితనాన్ని ఎండగడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ – ఎంఐఎం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా నిరసన చేపడితే, గోరక్షకులపై తుపాకీలతో దాడిచేసిన ఎం.ఐ.ఎం నాయకులను, పోలీసులపై దాడి చేసిన ఎం.ఐ.ఎం కార్యకర్తలను అరెస్టు చేసే దమ్ములేని కాంగ్రెస్ ప్రభుత్వం నిరసన చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని, బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం సిగ్గు చేటు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే దోషులను అరెస్ట్ చేసి, కఠిన శిక్ష విధించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు, హిందువుల భద్రతకు హామీ ఇవ్వలేని పక్షంలో, ఆ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కును కోల్పోతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోటూరి శ్రీకాంత్, బాలకిషన్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండలం రైతు నగర్ గ్రామంలో జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో నెమిలి గ్రామానికి చెందిన శకుంతల (51 సంవత్సరాలు) మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే నసురులబాద్ మండలం నెమలి గ్రామానికి చెందిన మహిళ కిష్టాపూర్ గ్రామంలో బంధువుల అంత్యక్రియలకు వెళుతుండగా మార్గమధ్యంలో బాన్సువాడ వెళ్తున్న మినీ వ్యాన్ అతివేగంతో ఎదురుగా వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో స్థానికులు బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి భర్తకు తీవ్ర గాయాలు కావడంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నట్లు బంధువులు తెలిపారు. మృతురాలి కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మహేందర్ తెలిపారు.

# పిచ్చేశ్వరరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**సూర్య, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిచ్చేశ్వరరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పిచ్చేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిచ్చేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు, మాజీ ఐసీడీఎస్ చైర్మన్ తారాచంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగా రెడ్డి, వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

**సూర్య, మాక్లూర్**



అలూర్,మాక్లూర్ మండలంలోని డికం పల్లి,ముల్లంగి (బి), అంటే బొంకన్ పల్లి గ్రామాలలో గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పర్యటించారు.అనంతరం ప్రజలతో నేరుగా మాట్లాడి గ్రామాల్లో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యలపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు.గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలన్నా రు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయా లని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.ముల్లంగి (బి) గ్రామంలో పలువురిని పరామర్శించారు.అనంతరం మాక్లూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు బ్రహ్మానందం, గంగాధర్, తహసీల్దార్ ఆకుల శేఖర్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనిల్,పంచాయతీ రాజ్ ఏఈ సాయి సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,బీజేపీ మండల అధ్యక్షులు మమత, శ్రీకాంత్,బీజేపీ నాయకులు గోపూరి ఒడ్డెన్న,సురేష్ నాయక్,ధర్మపతి, గంగారెడ్డి, అనిల్,రమేష్,శేఖర్,నర్సింగ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలి

**- చెక్ పోస్ట్ వద్ద పర్యవేక్షణ చేపట్టాలి**
**- రైస్ మిల్లర్లు ఇబ్బంది పెట్టకుండా చూడాలి**
**- మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే**

**సూర్య, రెంజల్**




రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో సొసైటీ మరియు ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కొనుగోలు చేసిన తర్వాత లారీల యొక్క ట్రక్ షీట్లను ఎప్పటికప్పుడు నమోదు చేసి అధికారులకు అందించాలన్నారు. మండలంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో వారిగా ఎంత ధాన్యం తరలించాలని వాటి యొక్క వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అక్కడి నుండి వరి ధాన్యం రాకుండా పోలీస్, రెవెన్యూ ఇతర శాఖలతో సంబంధిత అధికారులతో అప్రమత్తంగా ఉండి పర్యవేక్షణ చేపట్టాలని ఎస్సై, ఎమ్మార్వో కు ఎమ్మెల్యే ఆదేశించారు. ధాన్యం తరలించిన సమయంలో రైస్ మిల్లర్లు రైతులకు ఇబ్బందులు పెట్టకుండా అధికారులే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్సై చంద్రమోహన్, ఐకెపి ఎపిఎం మోహన్, సొసైటీ కార్యదర్శులు ఇంద్రసేన్, రాందాస్, ఐకెపి సీసీలు, అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహా పాదయాత్రగా శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రం నుండి కేరళలోని శబరిమలై అయ్యప్ప సన్నిధికి కాలినడకన మాల ధారణ స్వాములు గురువారం రోజు బయలుదేరారు. సుమారు 1400 కిలోమీటర్లు ఉన్నటువంటి అయ్యప్ప దర్శనానికి 40 రోజులపాటు ఖాళీ నడకన చేరుకొని దర్శనం చేసుకుంటామని అయ్యప్ప స్వాములు తెలిపారు. మహా పాదయాత్రగా బయలుదేరినటువంటి స్వాములకు మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చారు. కాలి నడక వెళ్లినటువంటి స్వాములలో సుధాకర్ యాదవ్, రాజు, శేఖర్, శివ, రమేష్, సాయి తదితరులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డిలో మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ,ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఎస్ఎస్ చైర్మన్ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ, వాలంటీర్లు చదువుతోపాటు సామాజిక సేవను అలవర్చుకోవాలన్నారు. తద్వారా సమాజం పట్ల అవగాహన, నాయకత్వ లక్షణాలు ,సామాజిక చైతన్యం పెంపొందించబడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఇప్పటివరకు కళాశాలలో చేపట్టిన వివిధ జాతీయ సేవా కార్యక్రమాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాలంటీర్లకు అవగాహన కల్పిం చారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ సలహాదా రులు డాక్టర్ కె కిష్టయ్య, సలహాదారులు డాక్టర్ విశ్వప్రసాద్, లెఫ్టినెంట్ డాక్టర్ ఏ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మొదటి యూనిట్ అధికారి డాక్టర్ పి రాజగంబీర్ రావు, రెండవ యూనిట్ అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, మూడో యూనిట్ అధికారిని డాక్టర్ బి శారద, వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్షయ మరియు టీబీ నిర్ధారణ పరీక్షలు


**సూర్య, బీబీపేట**



ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు సూపర్వైజర్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల ద్వారా ముదిరాజ్ వాడ అంగన్వాడి అంగన్వాడి సెంటర్లో నిర్వహించినటువంటి హెల్త్ క్యాంపులో జనాలకు క్షయ వ్యాధి లేదా టీబీ వ్యాధి సంబంధించినటువంటి ఇన్ఫెక్షన్ వ్యక్తి యొక్క శరీరం లోపల ఉన్నదా లేదా అని తెలుసుకోవడానికి సంబంధించినటువంటి చిన్న ఇంజక్షన్ టెస్ట్ డోస్ ద్వారా నిర్ధారించబడుతుంది.గురువారం నాడు 60 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీబీపేట వైద్యాధికారిని డాక్టర్ శిరీష మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రమీల, హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి, టిబి సూపర్వైజర్ శ్యామ్ కుమార్ మరియు ఆరోగ్య కార్యకర్తలు సువర్ణ,సుశీల,పుష్ప, హరి ప్రసాద్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కి అండగా నిలిచిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య, కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఆటో డ్రైవర్ (లడ్డు)కు టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఇటీవలే పొందుర్తి దగ్గరలో ఆటో యాక్సిడెంట్ కావడం వల్ల వారి కుటుంబ సభ్యుల చికిత్స పొందుతున్నారు కావున ఆర్థిక పరిస్థితి బాగాలేనందున లడ్డ కుటుంబంకు రూ.12,000 ఆర్థిక సాయం అందించారు. గతంలో కూడా వారి అమ్మ ఆరోగ్యం బాలేదన్న ఆర్థిక సాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ రావు, పండు శ్రీకాంత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్యూటీషన్ సర్టిఫికెట్ కోర్సు ముగింపు వేడుకలు

## -సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేసుకున్న వారికి ప్రమాణ పత్రాలు అందజేసిన ప్రిన్సిపాల్

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి లో గురువారం నాడు కళాశాల సమావేశ మందిరంలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 45 రోజుల బ్యూటిషన్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో బ్యూటీషన్ కోర్స్ కు ఉన్న ప్రాధాన్యతను ,విద్యార్థులు నైపుణ్యాలు ఉపయోగించి కొన్ని స్వయం ఉపాధి పొందే అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకొని వ్యవస్థాప



కులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ ఈ కోర్సు విద్యార్థుల భవిష్యత్తుకు చక్కటి మార్గాన్ని చూపుతుందని కొనియాడారు. మహిళా సాధికారిత విభాగం కోఆర్డినేటర్ శ్రీవల్లి మాట్లాడుతూ ఈ కోర్సులో సహజంగా లభించే అలోవీరా, పసుపు,తేనె నిమ్మరసం వంటి పదార్థాలు ఉపయోగించి సహజంగా అందాన్ని పెంచుకునే విధానాల గురించి విద్యార్థినులు తెలుసుకున్నారని తెలిపారు.కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థినులు తమ శిక్షణ అనుభవాన్ని పంచుకున్నారు.సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా ప్రమాణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సమన్వయకర్తలు డాక్టర్ విశ్వప్రసాద్, అంకం జయప్రకాష్,డాక్టర్ జి. శ్రీనివాస రావు, మానస, రాజశ్రీ, శారదా,, శ్రీలత, స్వాతి, ఫర్హీన్ ఫాతిమా,తబస్ బేగం, సరిత, మానస, వెన్నెల, సుమ,మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఊరడవ్వ విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి గ్రామంలో గ్రామ దేవత అయినటువంటి ఊరడవ్వ విగ్ర ప్రతిష్టాపనను చేపట్టారు. గురువారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతల కార్యక్రమంలో భాగంగా ఊరడవ్వ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని చేపట్టి, భక్తులకు అన్న ప్రసాదాల కార్యక్రమాన్ని చేపట్టారు. కందకుర్తిలో మూడు రోజులపాటు ఊర పెద్ద పండుగ కార్యక్రమాన్ని 24, 25, 26 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని సూచించారు.

# జిల్లా స్థాయి సైక్లింగ్ క్రీడాకారుల ఎంపికలు

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎంపికలు నగరం లో SFS స్కూల్ మైదానం లో నిర్వహించినట్లు సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ రావ్ తెలిపారు. ఈ ఎంపికలో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు . జిల్లాస్థాయి లో ప్రతిభ కనబరినా ఉత్తమ సైక్లిస్ట్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలకు పంపుతామన్నారు.ఈ పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ ఎంపిక పోటీలు బాలురు మరియు బాలికలు అండర్ 14,16,18 విభాగంలో జరిగినవి.ఈ కార్యక్రమంలో SFS పాఠశాల ఫాదర్ జొయెస్ థామస్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్, మీసాల ప్రశాంత్, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు అఫ్జర్, దుర్గా మల్లేష్, గడ్డం రవి,నరేశ్ వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందరి బంధువు అజాతశత్రువు ఉపాధ్యాయురాలిని పదవి విరమణ మహోత్సవం

**సూర్య వేల్పూర్**




పడగల్ వడ్డెర కాలనీలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గా పనిచేయుచున్న అంబుజారాణి ని పదవి విరమణ చేయడంతో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు మోహన్ రెడ్డి, కిషన్ మాట్లాడుతూ అంబుజారాణి అందరిలో కలవడిగా ఉంటూ పిల్లలను ఉత్తమమైన మార్గంలో తీర్చిదిద్దిన ఘనత ఆమెకు దక్కిందని అన్నారు. అంబుజా రాణి అంటే అందరి బంధువు అజాతశత్రువు అని పేరు ఉండని ఆమెను కొనియాడారు. ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారి యొక్క జీవితాన్ని ఎంతోమందికి ఆదర్శప్రాయంగా మలుచుకుందని అన్నారు. అందరూ కూడా ఆమెను మేడం అని కాకుండా అక్కా అని సంబోధించడం వారి యొక్క ఆప్యాయతకు నిదర్శమని చెప్పారు. వృత్తిలో పదవి విరమణ తప్పదని కానీ ఇప్పటివరకు తాను చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు మా అందరికీ మార్గదర్శకమని అన్నారు. ఆమె పదవి విరమణ సందర్భంగా ఆమెను పూలమాలలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు అదేవిధంగా పడి గల వడ్డెర కాలనీ విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ అభివృద్ధి కమిటీ తన తోటి ఉపాధ్యాయులు అందరూ కూడా ఆమెను సన్మానించి వీడ్కోలు పలికారు ఇట్టి కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పెంట జలంధర్, జిల్లా మాజీ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఘంటా అశోక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హరిచరణ్, కృష్ణారెడ్డి, ఎంఈఓ రేణుక ,నరేందర్, రాజగంగారం రిటైర్డ్ ఎంఈవోలు సాయన్న, శంకర్ , అధ్యక్షులు గోపాల్, కార్యదర్శి అశోక్, రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు శైలజ, రాజేందర్ గౌడ్ ,రామచందర్, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో 194 కేంద్రాలు ప్రారంభం

**సూర్య నాగిరెడ్డిపేట్**



ఐకెపి ఆధ్వర్యంలో జిల్లాలో 174 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్ తెలిపారు. గురువారం మండలంలోని గోపాల్ పేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు వరి దాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉందని, దాన్ని ముక్కిపోయిందని సాకుతో ధాన్యంలో ఎక్కువగా తరుగు తీస్తున్నారని డిపిఓ కు తెలిపారు. దీంతో డిపిఓ పెట్లోని రైస్ మిల్లును మార్చి వేరే రైస్ మిల్ కు ధాన్యం సరఫరా చేసేలా చూస్తామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో 194 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 15 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరణ లక్ష్యమని అన్నారు. ఇప్పటివరకు 5, లక్షల 572 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. సన్న రకం ధాన్యం కోసం 27 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వరి ధాన్యం కొనుగోలు కోసం మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ కూడా ఇచ్చామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు 17 తేమ శాతం కు తక్కువగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు విక్రయించిన ధాన్యాన్ని రైస్ మిల్లుల్లో అన్లోడింగ్ చేయకపోతే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. జిల్లాలో 2,3689 మహిళా సంఘాల సభ్యులకు యూనిఫాంలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ డిపిఎం సాయిలు, స్థానిక ఏపిఎం రామ్ నారాయణ గౌడ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత, సీసీలు రమేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు తెలిపారు.156 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసామన్నారు. ఇందులో ఇద్దరికి జలుబు,దగ్గు,ఆరుగురికి అలర్జీ ఉన్నట్లు గమనించి వారికి వైద్యం అందజేసి వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ వైద్య శిబిరంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రాములు,స్టాఫ్ నర్స్ ప్రియదర్శిని,ఏఎన్ఎం భాగ్య,ఆరోగ్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ వలన మానసిక ఉల్లాసం

**సూర్య- బిక్కనూర్**



ఫిజియోథెరపీ వలన మానసిక ఉల్లాసం లభిస్తుందని, ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆరుగురు విద్యార్థిని విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ చేయడం వల్ల మానసిక ఉపశమనం కలుగుతుందని,ప్రతి మంగళవారం గురువారం ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజగంగారెడ్డి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భవాని,ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రాజు,స్పెషల్ ఎడ్యుకేటర్ స్వప్న,ఐఆర్పి మహేందర్, తల్లిదండ్రులు కిషన్,బిక్షపతి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో గురువారం ఎంపీడీవో నరేష్ ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు. గ్రామంలోని ఇండ్లు మంజూరైన రెండు కుటుంబాలకు ఇండ్లు కట్టుకునేలా అవగాహన కల్పించి ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని వారికి సూచించారు. వారికి ఇండ్ల మంజూరి పత్రాలను అందజేశారు.వీరి వెంట ఎంపీఓ మలహరి, పంచాయతీ కార్యదర్శి సంగీత రెడ్డి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అమ్మఒడి కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం వైద్యురాలు దివ్య ఆధ్వర్యంలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం స్థలాన్ని పరిశీలించారు. కామారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు.కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న ఓల్డ్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడానికి నిర్ణయించి నందున ఇంజనీరింగ్ కాలేజ్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు, అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీరు, టాయిలెట్స్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చిమొక్కలు పూర్తిగా తొలగించాలని, అవసరమైన చోట ఫ్లోరింగ్ చేయించాలని సూచించారు, గదులు శుభ్రతతో పాటు, మరమ్మత్తులు చేయించి అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసి సైన్స్ మ్యూజియం విజయవంతం చేయాలని సంబంధిత అధికారు లు మున్సిపల్ అధికారులు, పంచాయితి రాజ్ అధికారులు , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ ను ఆదేశించారు. జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం తోపాటు శాస్త్రీయ వైఖరులు అభివృద్ధి చెందుతాయని అన్నారు. విద్యార్థులు,యువత ప్రజలకు విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు , జిల్లా సైన్స్ అధికారి సిద్ధి రాంరెడ్డి , డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రభాకర్ , పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మునిసిపల్ అధికారులు, స్థానిక మండల రెవెన్యూ అధికారి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సామర్థ్యం పెంపు పనులు విజయవంతం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా లింగాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 3.15 ఎంవీఏ నుండి 5.0 ఎంవీఏ కు పెంచే పనులు విజయవంతంగా పూర్తి చేసినట్లు ఏడీఈ కిరణ్ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సబ్‌స్టేషన్ మొత్తం సామర్థ్యం 1x5.0 + 1x3.15 ఎంవీఏగా నుండి (2x5.0 ఎంవీఏ గా పెరిగిందని తెలిపారు. నూతన పీటీఆర్ ను విజయవంతంగా ఛార్జింగ్ చేయడం జరిగిందని. ఈ కార్యక్రమం ఎస్ఈ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ పీటీఆర్ ఎన్‌హాన్స్‌మెంట్ వలన దేవుని పల్లి, లింగాపూర్, కృష్ణాజివాడి గ్రామాలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించబడుతుందన్నారు. ఈ పనుల కోసం రూ.1 కోటి మంజూరు అయినట్లు తెలిపారు.అదేవిధంగా, నరసన్నపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నరసన్నపల్లి గ్రామానికి ప్రత్యేక ఫీడర్ మార్పు పనులు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పనుల కోసం రూ.15 లక్షలు వ్యయ ం చేయబడిందన్నారు. దీని ఫలితంగా నరసన్నపల్లి గ్రామానికి విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) కళ్యాణ్ చక్రవర్తి, డివిజనల్ ఇంజనీర్ నాగరాజు, ఆయా విభాగాల అసిస్టెంట్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొనడం జరిగింది.విద్యుత్ శాఖ ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు.

## మత్తుకు బానిసై యువకుడు ఆత్మహత్య

**సూర్య, నాగిరెడ్డిపేట్**



త్రాగుడుకు బానిసై యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య సంఘటన బుధవారం మండలంలోని తాండూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తాండూరు గ్రామానికి చెందిన దాకమొల్ల చాకలి కుమార్ (19) అనే యువకుడు కల్లు త్రాగుడుకు బానిసై, జీవితం పై విరక్తి చెంది బుధవారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి తల్లిదండ్రులు, అన్న ఉన్నారు. మృతునికి వివాహం కాలేదు. గ్రామంలోనే కూలి పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ వృధాగా తిరిగేవాడని అన్నారు. కళ్ళు త్రాగేందుకు తరచూ తండ్రిని డబ్బులు అడిగేవాడని, డబ్బులు ఇవ్వకపోవడంతో తండ్రితో గొడవ పడుతూ ఉండేవాడన్నారు. బుధవారం రాత్రి జీవితంపై విరక్తి చెందిన కుమార్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కుమార్ తండ్రి సంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు**

**సూర్య నిజాంసాగర్**



రైతులందరూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. గురువారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో, మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల ఐకెపి ఎపిఎం ప్రసన్నా రాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, ఐకెపి సిసి శ్రీనివాస్, నాయకులు గుర్రం శ్రీనివాస్, పండరి, జగన్, శ్రీనివాస్, నాగభూషణం గౌడ్, లోక్యా నాయక్, ఆకాష్, కాలేక్, ఇష్తికార్, తోటరాజు, గోపి సింగ్, సంతోష్ రాథోడ్, సిద్ధార్థ రెడ్డి, గంగారాం, డ్వాక్రా సంఘాల మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్ ను పరామర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ నగర శివారులోని సారంగాపూర్ ప్రాంతంలో పాత నేరస్థుడు రియాజ్ చేతిలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ ఆసిఫ్ ఖాన్ ను రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసిఫ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ను హత్య చేసిన పాత నేరస్థుడు రియాజ్ ను పోలీసులు పట్టుకోవడంలో ఆసిఫ్ చూపిన తెగువ, కనబర్చిన ధైర్య సాహసం ప్రశంసనీయమని చైర్మన్ తారిక్ అన్సారీ అభినందించారు. రియాజ్ దాక్కున్న ప్రదేశాన్ని పోలీసులకు తెలియజేయడంతో పాటు, అతడిని పట్టుకునే క్రమంలో ఆసిఫ్ పోలీసులకు ధైర్యంగా సహకరించారని అన్నారు. రియాజ్ కత్తితో దాడి చేయడంతో ఆసిఫ్ ఖాన్ తీవ్రంగా గాయపడ్డాడని గుర్తు చేశారు. యువత ఆసిఫ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, నేరాలపై పోరాటంలో భాగస్వాములు కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసులు, బాధ్యత గల పౌరులు కలిసి పని చేయడం అవసరమని అన్నారు. కాగా, ఆసిఫ్ ఖాన్ ను హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించడంతో పాటు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న పోలీసు శాఖను చైర్మన్ తారిక్ అన్సారీ అభినందించారు.

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**సూర్య వేల్పూర్**



అమీనాపూర్, వాడి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఏపిఎం బత్తుల మాణిక్యం తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాలను వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, తహసిల్దార్ శ్రీకాంత్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయాలు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిసి వెన్న మురళి, లక్ష్మీ, రాధ, సునీత, సరళ, రైతులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీస్‌లకు వ్యాసరచన పోటీలు

**సూర్య బాన్సువాడ రూరల్**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కార్యక్రమా లు నిర్వహించారు. ఈ సందర్భం గా పోలీస్ సిబ్బందిలో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో క్రింది స్థాయిలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడం,పనిచేసే స్థలాలలో లింగ వివక్షత అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ సిబ్బందిలో సమానత్వం,సేవాభా వం,క్రమశిక్షణ పట్ల అవగాహన పెంపొందుతుందని ఆయన తెలిపారు.

## 599 పేకాట రాయులు అరెస్ట్, 138 కేసులు నమోదు

**- సిపి వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పండుగ సందర్భంగా పేకాట ఆడుతున్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు సీపీ సాయిచైతన్య వెల్లడించారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు.నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో దీపావళి సందర్భంగా పేకాడిన పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.ఈనెల 19 నుంచి 22 వరకు పేకాట ఆడిన వారిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో మొత్తం 138 కేసులు నమోదు చేయడంతో పాటు మొత్తం రూ.14,15,917 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.నిజామాబాద్ డివిజన్‌లో మొత్తం కేసులు 42 నమోదు కాగా పేకాటాడుతూ పట్టుబడిన 180 మంది దగ్గర 5,13,402 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆర్మూర్ డివిజన్?లో 44 కేసులు నమోదు చేశారు. మొత్తం 232 మందిని అదుపులోకి తీసుకుని రూ.5,51,785 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బోధన్ డివిజన్‌లో 52 కేసులు నమోదు చేసి 187 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే రూ.3,50,730 నగదును స్వాధీన పర్చుకున్నారు. మూడు డివిజన్లలో మొత్తంంగా 138 కేసులు నమోదయ్యాయి. మూడు డివిజన్లలో పేకాట ఆడుతూ మొత్తం 599 మంది పట్టుబడ్డారని.. రూ.14,15,917 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీపీ స్పష్టం చేశారు.

## రుణాలను సక్రమంగా చెల్లించాలి

**- ఐకెపి ఎపిఎం**

**సూర్య- బిక్కనూర్**

మహిళా సమైక్య ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తీసుకున్న శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలను సకాలంలో చెల్లిం చాలని ఐకెపి ఎపిఎం సాయిలు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాల యంలో సర్ఫ్ హెచ్ వన్ అంతర్గత ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రుణాల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి బి ఓ ఆడిటర్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, సీసీలు,వివోఏలు, వివో అధ్యక్షులు,అకౌంటెంట్ ఆపరేటర్, కార్యాలయ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.